డబుల్ బెనిఫిట్‌తో

# సింగిల్ పేజీ కథలు

## ప్రేమా ప్రేమ

సూర్యోదయ వేళలో ఇంటిముందు ముగ్గులు వేస్తోంది శ్రీదేవి.

ముగ్గు వేస్తుందన్న మాటే కానీ... ఆమె మనస్సు మాత్రం అతని రాకకై ఎదురు చూస్తుంది... అతను రావటం లేదు.

ముగ్గును పరధ్యానంగా వేస్తూ... వేళ్ళ సందులోంచి ముగ్గు పిండిని నెమ్మదిగా జార విడుస్తోంది.

ఏ చిన్న అలికిడి విన్నా అతను వచ్చేశాడేమోనని ఆత్రుతగా తల తిప్పుతోంది.

ఏవరి రాక కోసమో... ఎదురు చూడడం... నిరాశతో వెళ్ళి పోవడం.

బి.శేఖర్
1–2–49/H/2,
క్రిస్టియన్ కాలనీ,
మహబూబ్‌నగర్ – 509 001.

గత కొన్నిరోజుల నుండి గమనిస్తున్నాడు శ్రీదేవి బావ.

శ్రీదేవి అంటే అతనికి చాలా ఇష్టం. మూగ ప్రేమతో ఆమెను ఆరాధిస్తున్నాడు.

ఈ మధ్య శ్రీదేవి ప్రవర్తనలో మార్పును గుర్తించి... అభిమానంతో, అసూయతో శ్రీదేవి మనస్సు దోచుకున్న 'ఘనుడు' ఎవడు? వాడ్ని ఈరోజు చూడాలి అని మనస్సులో నిశ్చయించుకున్నాడు.

శ్రీదేవి ఎవడి(?) రాకకోసం అంతగా తపించి పోతుందోనని శ్రీదేవికి తెలియకుండా డాబాపైకి ఎక్కి శ్రీదేవిని గమనిస్తున్నాడు.

"ఎంతసేపు ముగ్గువేసేది?" ఇంట్లోకి వచ్చి పని ఏమైనా చేసేది ఉందా? లేదా?" అంటూ కేకలేసింది శ్రీదేవి తల్లి.

"అయిపోతుంది వస్తున్నానమ్మా" అంటూ విసుగ్గా సమాధానం ఇచ్చి...మళ్ళీ వీధి చివరిదాకా ఓ చూపు చూసి 'అతను ఇంకారాడేం?' అని మనస్సులో తిట్టుకొంటుంది.

మరుక్షణంలోనే చూపులో నిరీక్షణ... మనస్సులో ఆశను నింపి అటే చూస్తోంది. ముగ్గువేయటం పూర్తి కావొస్తుంది. క్షణాలు యుగాల్లా కరిగిపోతున్నాయి.

ఈర్ష్యతో శ్రీదేవి బావ కళ్ళు... డాబాపై నుండి గమనిస్తున్నాయి.

'దేవుడా! ఈ రోజు అయినా అతను తప్పకుండా రావాలి' అని మనస్సులో పదే... పదే... కోరుకుంటుంది శ్రీదేవి.

తన ప్రార్థన దేవుడు విని... వరాలిచ్చినట్లుగా మరుక్షణంలోనే అతను దూరంనుంచి వస్తుండటం చూసిన శ్రీదేవి కళ్లలో ఆనందం మెరిచి మనస్సు ఉత్సాహంతో గంతులు వేయసాగింది.

శ్రీదేవి బావలో టెన్షన్ పెరిగింది. అసూయ, కోపం కళ్ళనిండా ఎరుపు జీరతో... పిడికిలి బిగుసుకుంది.

ఆ... త... ను... వ... చ్చా... డు...

అవధులు లేని తన్మయత్వంతో అతని చేతినుండి తాజా 'ఆంధ్రభూమి'ని అందుకొని అపురూపంగా చూసుకొంటూ ఇంట్లోకి వెళ్ళింది శ్రీదేవి.

శ్రీదేవి బావ డాబాపైనుండి ఇదంతా చూసి దీర్ఘంగా నిట్టూర్చి రిలీఫ్ ఫీల్ అయ్యాడు.

శ్రీదేవి మనస్సు దోచుకొన్నది 'ఆంధ్రభూమి' అనుకున్నాక అతని మనస్సు స్థిమిత పడింది.

తన శ్రీదేవి మనసును దోచుకున్న ఆంధ్రభూమి' అంటే అతనికి అమితమైన ప్రేమ పుట్టుకొచ్చింది!

*

## కలయిక

జలుబు!

జవరాలికి అందులోనూ పసిమిరంగు చిన్నదానికి చేస్తే ముక్కు మందారంలా మెరిసి అధరాలు కొద్దిగా ఉబ్బితే

వి. తిరుపతిరావు
కేరాఫ్ బి.ఎన్.రావు,జి–118,
శివాజీకాలనీ,
మధురానగర్,
హైదరాబాద్ – 45.

చూడాలి. ఓహ్ బ్యూటిఫుల్. మగాడి గుండె తబ్బిబ్బే మరి.

ఆ తబ్బిబ్బు చేసే తగరం మా ఎదురింట్లో తళుక్కుమంది. పెళ్ళయిన పసిడి తను. స్కూటర్‌మీద ఆఫీసుకెళ్తున్న శ్రీవారికి ఫ్లయింగ్ కిస్సిస్తూ నాక్కనిపించిందామె. నావైపు చూసి సిగ్గుగా నవ్వేసింది. మల్లెల చుట్టూ గులాబీల దండలా... పెదాలు..

మధ్యాహ్నం.

మది మధనపడుతుంటే తలుపులు తట్టాను. తడబడింది నన్ను చూసి. అంతలోనే లోపలికి రమ్మని చేయిపట్టి సోఫాలో కూర్చోబెట్టింది.

మృదువైన స్పర్శ మనసుని తియ్యగా మెలిపెట్టేసిందో క్షణం.

"మీ బంగారం గాజుల చెక్కుడు బాగుంది" అంటే నవ్వేసింది.

కొందరికి యవ్వనం అందం తెస్తుంది. మరి ఈమె అందం యవ్వనానికే వన్నె తెచ్చేలావుంది.

"బెడ్‌రూంలోకిరండి" పిలిచింది. ఇదేదో వైష్ణవమాయే!?

మెత్తటి పరుపుమీద "కూర్చోండి" అంది. అంతా డ్రీమ్‌బీమ్‌లా వుంది.

"మీరు భలే మొహమాటస్తుల్లా వున్నారే" అంటూ గలగలా నవ్వింది.

"ఈ నవ్వే చెంపలమీద నాదో ముద్దు" ప్చ్ ప్చ్! ధైర్యం చేసేసా.

"ఒకటంటూ రెండు పెట్టారుమరి" అంది.

"సారీ మీరు ముద్దు పెట్టాలనిపించే అందంగా వున్నారు ఆడదాన్నయిన నాకే!!" నేను సంజాయిషీగా చెప్తుంటే నవ్వేసింది.

ఇక తర్వాత మా ఆడవాళ్లకున్న చెడుఅలవాటు ప్రకారం బీరువా తెరిచి తన చీరలూ, నగలు చూపించందే చూడందే మా కలయికకో ముగింపు రాదుకదా!?

*

## ఉత్తరాల దేవుళ్ళు

"పదిమందిలో త్వరగా గుర్తింపు పొందాలంటే ఏం చెయ్యాలి?" అనడిగాడు రామకృష్ణ.

"సినిమాల్లో యాక్ట్ చేయాలి" సలహా ఇచ్చాడు వెంకటపతి.

తుల్లి రాజగోపాల్
డోర్ నెం: 20–14–11
రామచంద్రరావు పేట,
రాజమండ్రి 533 105

"అబ్బే అది నావల్లకాదు. మన ఫేసు తెరకు సూటవ్వదు"

"అయితే ఇక ఒక్కటే దారి"

"ఏంటి త్వరగా చెప్పు" అనడిగాడు రామకృష్ణ ఆత్రుతగా.

ఈ పేజీల్లో కథ ప్రచురిస్తే చాలు. మీకు కథలు రాయడం వచ్చేసినట్టే! అంటే రచయితగా, రచయిత్రిగా మీ భవిష్యత్తుకు ఈ పేజీ సోపానమనుకోండి. రచయి(త)త్రులకు రెమ్యునరేషన్‌తోపాటు ఆంధ్రభూమి ప్రశంసాపత్రం ప్రత్యేకంగా లభిస్తుంది! ఈ పేజీ కథ మీ రైటింగ్‌లో ఒక పేజీ మాత్రమే వుండాలి.

"పత్రికల్లో కథలురాయి. త్వరగా రచయితగా గుర్తింపు పొందవచ్చు" అని చెప్పాడు వెంకటపతి. రామకృష్ణకు ఈ అయిడియా బాగానే నచ్చింది. అందుకనే ఓ మాంచి రోజు చూసుకుని ఓ కథరాసి పత్రిక్కి పంపించాడు.

అదృష్టంకొద్దీ మొదటి కథే అచ్చయింది. దాంతో రెట్టించిన ఉత్సాహంతో కథలు రాయడం మొదలెట్టాడు రామకృష్ణ. ఓ ప్రముఖ వారపత్రికలో కథతోపాటు అతని అడ్రస్ కూడా ప్రచురించారు. అది చూసిన వెంకటపతి "ఒరే రామకృష్ణ ఇక రేపట్నించి అందుకుంటావురా అభిమానుల నుండి ఉత్తరాలు. నీకిక గుర్తింపు వచ్చేసినట్టే" అని పొగిడి పార్టీ కొట్టేసాడు.

రామకృష్ణ కూడా చాలా సంతోషంలో ఉన్నాడు. తను పెద్ద రచయిత అయిపోయినట్టు, తనకు అభిమానులు తెగ ఉత్తరాలు రాస్తున్నట్టు, కొంతమంది అమ్మాయిలు లవ్‌లెటర్స్ రాస్తున్నట్టు ఊహించుకుని ఊహాలోకాల్లో తేలిపోసాగాడు.

మొత్తానికి రెండురోజులతర్వాత మొదటి ఉత్తరం అందుకున్నాడు. ఎంతో ఉత్సాహంతో ఆ లెటర్ చింపిన రామకృష్ణ ఒక్కసారిగా నీరుకారిపోయాడు. కారణం ఆ ఉత్తరం పేరూ వూరులేని వ్యక్తి రాసింది. అందులో సారాంశం జై సంతోషిమాత పేరున ఓ యాభై ఉత్తరాలు వ్రాయమని అలా చెయ్యక ఆ ఉత్తరాన్ని చింపి పారేస్తే జరిగే అనర్థాన్ని భయంకరంగా వర్ణిస్తూ మరీ రాసాడా వ్యక్తి.

అది చదివి సెంటిమెంట్‌గా భయపడిన రామకృష్ణకు .యాభై ఉత్తరాలు రాయక తప్పలేదు పాపం. తర్వాత ఇంకో లెటర్ వచ్చింది. ఎంతో ఆనందంగా దాన్నందుకుంటే దానిలో "మేరీమాతపై నమ్మకం కలిగివుండు" అని రాసుండడంతో రామకృష్ణకు నిరుత్సాహ మావరించింది.

ఆ తర్వాత కూడా (అభిమానుల ఉత్తరాలు దేవుడెరుగు) వెంకటేశ్వరస్వామి పేరుమీదా, సాయిబాబా పేరుమీదా మరికొన్ని ఉత్తరాలు అందుకున్నాడు. వాటిలో కూడా ఓ పాతికో యాభయ్యో ఉత్తరాలు రాయమన్న ఆజ్ఞ వుంది. అలా రాయని పక్షాన ఏం జరుగుతుందో వర్ణించి వుంది.

అప్పటినుంచి పోస్ట్‌మాన్ వస్తున్నాడంటే చాలు రామకృష్ణకు కాళ్లు చేతులు ఒకటే ఒణుకు, భయం పట్టుకుంది. *




# చెత్తబుట్ట Vs కార్టూనిస్టులు

యాహ్హా + ఓహ్హో + వాహ్వా + ఆహ్హా + యూహ్హీ = రు.3161 బహుమతులు

## కార్టూనిస్టులకు గొప్ప ఛాలెంజీ పోటీ

మా చెత్తబుట్టకి ఆకలెక్కువ! జాలి తక్కువ.
కార్టూన్లంటే మరీ మక్కువ. కార్టూన్ సెలెక్టయితే నోటిదగ్గర పుద్దు పడగొట్టేసి నట్టే బాధ పడిపోతుంది. స్టాంపులంటించిన కవరు జతచేస్తే కళ్ళెర్ర జేస్తుంది. సెలెక్ట్ కాకుండా తిరిగిపోకుండా వుండే కార్టూన్‌లను పొట్టచెక్కలయ్యేలా మింగుతుంది. మా చెత్తబుట్టకి ఆహారం కాకుండా సెలెక్ట్ చేయించుకోగల సత్తా వుండే కార్టూనిస్టులకి ఈ పోటీ వో ఛాలెంజ్.





## టేబుల్ పర్ సవాల్!

మామూలుగా సెలెక్టయిన ప్రతి కార్టూన్‌కీ పారితోషికంతో పాటు—

* యాహ్హా అనిపించుకునే కార్టూన్‌కి రు. 1116 బహుమతి * ఓహ్హో అనిపించుకునే కార్టూన్‌కి రు. 516 బహుమతి * వాహ్వా అనిపించుకునే కార్టూన్‌కి రు. 316 బహుమతి * ఆహ్హా అనిపించుకునే కార్టూన్‌కి రు. 216 బహుమతి * యూహ్హీ అనిపించుకునే 10 కార్టూన్‌లకి రు. 100 (ఒక్కొక్క దానికి) బహుమతి.

● ఈ సవాల్‌ని కొమ్ములు తిరిగిన వాళ్ళూ, తిరగని వాళ్ళూ ఆడామగా అందరూ స్వీకరించవచ్చు!

* షరా: మామూలు పోస్ట్‌కార్డు సైజు డ్రాయింగ్ పేపరు (దళసరి తెల్లకాయితమైనా సరే) పై కార్టూన్ వెయ్యాలి.

* ఈ సైజు దాటితే చాలు చెత్తబుట్ట (కార్టూన్ బాగున్నా) ఆం ఆం మని మింగేస్తుంది.
* ఒక్కొక్కరు ఎన్ని కార్టూన్‌లయినా పంపించవచ్చు.
* బహుమతి వస్తే సరేసరి లేకపోతే బాగున్న వాటిని మామూలు ప్రచురణకి తీసుకుంటాం.
* సొంత అడ్రసు రాసిన కవరు జతచేస్తే చెత్తబుట్ట బుసలు కొడుతుంది. అసలు ముట్టుకోదు.
* వెంటనే క్రోక్విల్/కలం/ పెన్ను/స్కెచ్‌పెన్ పట్టుకోండి. ఛాలెంజీగా వెయ్యండి.
* ఎక్కువ టైము లేదు. మార్చి 31కల్లా మా ఆఫీసులో వుండాలి. చూద్దాం. ఈ ఛాలెంజీ పోటీలో ఎవరు బహుమతులు సంపాదించుకుంటారో?
* మీ కార్టూన్‌లు 'కార్టూన్ ఛాలెంజీ' ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక, 36 సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్ – 500 003కి పంపాల్సి వుంటుంది.
* మిగతా రూల్సు మామూలే!
* మార్చి 31 గడువు తర్వాత పంపే ఛాలెంజీలు స్వీకరించబడవు.



డౌన్ డౌన్
చెత్తబుట్ట!

